వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి

- గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



అమడగూరులో పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ధర్మవరం: సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

అమడగూరు: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమడగూరు గ్రామ సచివాలయ పరిధిలోని కొత్తపల్లి, పుట్లవాండ్లపల్లి, అమడగూరు, పేరంవాండ్లపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంతగా అర్హులైన వారందరికీ పింఛన్లు ఇస్తున్నామన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి పథకాలన్నీ నేరుగా ఇంటికే చేరుస్తామన్నారు. వలంటీర్ల ద్వారా సేవలన్నీ ఇంటికే వస్తుండగా, రేషన్ సరుకులను సైతం ఇంటి వద్దకే అందజేస్తున్నట్లు తెలిపారు.

గ్రామ సచివాలయంలోనే అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. అర్హులందరికీ ఇళ్ల పట్టాను ఇచ్చి ఇళ్లను కట్టిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన పలు సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శేషూరెడ్డి, బ్రాజుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్‌రాజు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు, కో-ఆప్షన్ మెంబర్ ఖాజాపీర్, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఎంపీటీసీలు పెద్దప్పయ్య, లక్ష్మీపతి, బూతు కమిటీ కన్వీనర్లు రంగారెడ్డి, నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్ హరినాథరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, నక్కల చిన్నప్ప, నాగరాజు, ఉత్తప్ప, ప్రకాష్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, అన్సర్, సిభక్తుల్లా, భాషా, శంకర, నారాయణస్వామి, రాజన్న, శ్రీనివాసరెడ్డి, జనార్ధన్ రెడ్డి, యస్‌పాల్, నవీన్, తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, ఎస్ఐ వెంకటనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ధర్మవరం: నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 6వ వార్డులో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని ప్రతి ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు నిర్మించాలని ప్రజలు విన్నవించారు. జగనన్న ఇళ్లు మంజూరైనా సకాలంలో బిల్లులు పడలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వార్డులోని ప్రజల సమస్యలను పరిష్కరించేలా చూడాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే సచివాలయ ఉద్యోగులతో మాట్లాడారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు వారి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వాటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ కాచర్ల అంజి, వైస్ చైర్మెన్లు వేముల జయరామిరెడ్డి, షేక్ షంషాద్‌బేగం, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: ఓడీచెరువు మండలం తంగేడుకుంట పంచాయతీ, లింగాలవారిపల్లికి చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. శుక్రవారం నల్లమాడ మండలం, నల్లశింగయ్యగారిపల్లిలోని తన స్వగృహంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన గువ్వ రాము, గువ్వ శంకర్, అశ్వర్థరెడ్డి, శ్రీనివాసులు, రంగయ్య కుటుంబాలతో పాటుగా పది కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ చింత వెంకటేష్, రఫీ, జయసింహ, ఓబుళరెడ్డి, నరసింహారెడ్డి, మణికంటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

30లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

కదిరి అర్బన్: ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఈనెల 30వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ ప్రశాంత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

క్లుప్తంగా

ఆదర్శప్రాయుడు ‘విశ్వేశ్వరయ్య’



కేక్ కట్ చేస్తున్న అధికారులు

పుట్టపర్తి అర్బన్: దేశానికి ఎనలేని సేవలు అందించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యను నేటి ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారి రషీద్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుంగభద్ర కృష్ణరాజసాగర్ వంటి కట్టడాలను విశ్వేశ్వరయ్య నిర్మించారని తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు



పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి హుండీ కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

నల్లచెరువు: శ్రావణ మాసం ఉత్సవాల సందర్భంగా పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి హుండీ కానుకలను శుక్రవారం దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ డి.రమేష్ బాబు, ఈఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీల ద్వారా రూ.6.98 లక్షలు, టికెట్ల ద్వారా రూ.4.10 లక్షలు, చందాల ద్వారా రూ.12.70 లక్షలు, టెంకాయల వేలం ద్వారా రూ.4 లక్షలు, వాహనాల పార్కింగ్ ద్వారా రూ.73 వేలు, పూలహారాల విక్రయం ద్వారా రూ.67 వేల ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో సర్పంచ్ పంచ రత్నమ్మ, చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు సిబ్బంది పాల్గొనారు.

తంగేడుకుంటలో పొలంబడి




రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారులు

అమడగూరు: ఓడీచెరువు మండలం, తంగేడుకుంట రైతుభరోసా కేంద్రం పరిధిలో శుక్రవారం వ్యవసాయాధికారులు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వేరుశనగ పంట సాగులో పాటించాల్సిన మెలకువలను వ్యవసాయాధికారి ఇలియాజ్ మహమ్మద్ తెలియజేశారు. అనవసరంగా మందులను పిచికారీ చేయడవ ద్వారా పంటలకు నష్టం జరుగుతుందన్నారు. మిత్ర పురుగుల వలన కలిగే ప్రయోజనాలు, శత్రు పురుగుల వలన కలిగే ఉధృతిని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

అమడగూరు: ఓడీచెరువు, అమడగూరు మండలాల్లో వినాయకచవితి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐలు వెంకటనారాయణ, గోపి తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. విగ్రహ ప్రతిష్ట, నిమజ్జన తేదీలు, ఏదైనా కార్యక్రమాలు నిర్వహణ వివరాలను అర్జీలో తెలియజేయాలన్నారు. బాణాసంచా, డీజేలకు అనుమతి లేదన్నారు. అనవసరంగా వీధుల్లో గొడవలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



మాట్లాడుతున్న తహసీల్దార్ యుగేశ్వరిదేవి

బత్తలపల్లి: మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ యుగేశ్వరి దేవి పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రంలోనూ, అప్పరాచెరువు, గుమ్మల్లకుంట, గంటాపురం తదితర గ్రామాలల్లోని పోలింగ్ కేంద్రాలను రేషనలైజేషన్ కార్యక్రమంలో భాగంగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను బీఎల్‌ఓలు పరిశీలించారన్నారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, గదులు, మౌలిక వసతులు, తదితర వాటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయానికి పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకునేందుకు పరిశీలించినట్లు పేర్కొన్నారు.

పీఎం కిసాన్‌కు ఈ-కేవైసీ తప్పనిసరి



గరిశలపల్లిలో పంటకోత ప్రయోగాలను పరిశీలిస్తున్న ఏడీఏ క్రిష్టయ్య

బత్తలపల్లి: ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ ఈనెల 25వ తేదీలోపు తప్పనిసరిగా ఈ-క్రాప్ చేయించుకోవాలని ఏడీఏ క్రిష్టయ్య రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గరిశలపల్లి వద్ద జి.వెంకటరాముడు పొలంలో వేరుశనగలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. పంటలు సాగు చేయని రైతులు ఎవరైనా ఉంటే వారు రైతు భరోసా కేంద్రంలో ప్రత్యామ్నాయ విత్తనాలు తీసుకుని, సాగు చేసుకోవాలని సూచించారు. ఇంకా పీఎం కిసాన్‌కు ఈ-కేవైసీ చేయించుకోని రైతులు ఎవరైనా ఉంటే వారు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు. అంతకుముందు గరిశలపల్లిలోని సర్వే నెంబర్124-1ఏ జి.వెంకటరాముడు పొలంలో పంటకోత ప్రయోగం చేయగా 3.2 కేజీల దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో ఏఓ ఓబిరెడ్డి, ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ, సర్పంచు పద్మావతి, ఎంపీఈఓ సోమశేఖర్, సచివాలయ కన్వీనర్ రమణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంపై అవగాహన



అగ్రి ల్యాబ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ధర్మవరం రూరల్: నానో యూరియా వాడకంతో కలిగే ప్రయోజనాలను జిల్లా రైతు వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు విద్యావతి, సనావుల్లా, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి వివరించారు. శుక్రవారం మండల పరిధిలోని పోతులనాగేపల్లి వద్ద సాగు చేసిన వరి పంట పొలాలను పరిశీలించారు. నానో యూరియా ఆవశ్యకతను వివరించారు. జియో ట్యాగింగ్ విధానంలో అమలవుతున్న పంట నమోదును పరిశీలించారు. పంటలు సాగు చేసిన రైతులంతా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాల గుండ్లపల్లి కేశవరెడ్డితో కలిసి పరిశీలించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ముస్తఫా, అబ్దుల్ అలీ, ఏఈఓ జగదీష్‌బాబు, వీఏఏ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ సర్వే



గాండ్లపెంట: జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్లను విడుదల చేస్తున్న అధికారులు

గాండ్లపెంట: ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ రామానాయక్, వైద్యాధికారి మహేశ్వరమారుతి అన్నారు. శుక్రవారం కటారుపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షపై వలంటీర్లకు అవగాహన కల్పించారు. వలంటీర్‌కు కేటాయించిన ప్రతి ఇంటిని సందర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం బ్రోచర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, హెచ్‌ఈ విజయ్‌కుమార్, కార్యదర్శి మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

బత్తలపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరంగా మారుతుందని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, తహసీల్దార్ యుగేశ్వరిదేవి అన్నారు. మండలంలోని గుమ్మల్లకుంటలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటారన్నారు. కొన్ని రకాల పరీక్షలను అక్కడే చేస్తారని తెలిపారు. అనంతరం ఈనెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్న క్యాంపులకు సంబంధించి టోకెన్లు ఇస్తారన్నారు. ఈనెల 30 నుంచి 45 రోజుల పాటు క్యాంపుల్లో ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సునిత, వీఆర్‌ఓ రవికాంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


కొత్తచెరువు: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె బండ్లపల్లి పంచాయతీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్న ఈ పథకం ద్వారా 15 రోజులు గ్రామాల్లో తిరిగి గ్రామస్తులకు అన్ని రకాల పరీక్షలు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామాంజనేయరెడ్డి, డీటీ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల పరిధిలోని కె.పూలకుంట సచివాలయంలో వైద్యాధికారులు డాక్టర్ ఐనుద్దీన్, డాక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ప్రారంభమైంది. కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ సర్పంచ్ యూసుఫ్, ఎంపీటీసి భాస్కర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ అక్బర్, పంచాయతీ కార్యదర్శి రమణప్ప నాయుడు, సీహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, హెల్త్‌అసిస్టెంట్ సూర్యనారాయణరెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ గంగావతి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య రక్ష సర్వే కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లతో ఇంటింటికీ తిరుగుతూ ఆరోగ్య సమస్యలను యాప్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మున్వర్ బాషా, ఈఓఆర్‌డీ అశోక్, సర్పంచ్ ధన శ్రీ, ఎంపీటీసీ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి: మండలంలో ఈనెల 30 నుంచి అక్టోబర్ 21 వరకూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అలివేలమ్మ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఆరోగ్య సిబ్బందితో కలిసి షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 30న ఎలకుంట్ల, అక్టోబర్ 3న ముక్తాపురం, 5న మద్దెలచెరువు-1, 7న మద్దెలచెరువు- 2, 9న దాదులూరు, 10న కుర్లపల్లి తండా, 12న కేఎన్ పాళ్యం, 16న తూంచర్ల, 18న ముత్తవకుంట్ల, 19న నరసంపల్లి, 21న తగరకుంట గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న వెంకటరెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన వెంకటరెడ్డి కుటుంబ కలహాలతో గొంతుకోసుకొని శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేశాడు. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన మేరకు.. బీసీ కాలనీకి చెందిన వెంకటరెడ్డి ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో కత్తితో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు గమనించి, ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్సకోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విరివిగా ‘ఉపాధి’ పనులు

అమడగూరు: ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద విరివిగా పనులను కల్పిస్తున్నట్లు డ్వామా పీడీ రామాంజినేయులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గత ఏడాది కాలంగా మండల వ్యాప్తంగా నిర్వహించిన పలు రకాల ఉపాధిహామీ పనులకు కేటాయించిన నిధులు, వాటి వినియోగంపై సభలో చదివి వినిపించారు. కాగా పనులకు సంబంధించి రూ.56,887 దుర్వినియోగం అయినట్లు అధికారులు గుర్తించారు. వెంటనే రికవరీకి ఆదేశించారు. భవిష్యత్తులో నిర్వహించే పనుల్లో రూపాయ కూడా అవినీతి జరగకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. కాగా వచ్చే ఏడాదికి సంబంధించి పలు రకాల పనులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఏపీడీ శ్రీనివాసరెడ్డి, ఏపీఓ అమరావతి, పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు లియాఖత్ అలీ

కదిరి అర్బన్: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లియాఖత్ అలీ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌పై సైన్స్ బోధించే ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను బాల శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి సైన్స్ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ.. విద్యార్థులతో సమాచార సేకరణ, సర్వే పద్ధతులు, విశ్లేషణతో ప్రాజెక్టులు తయారు చేయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటస్వామి, అకడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మేలు మరువలేం



చీఫ్ సెక్రటరీ చేతుల మీదుగా జీఓ అందుకుంటున్న దృశ్యం

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్ద మనసుతో తమకు న్యాయం చేశారని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మణికాంత్, కరుణాకర్‌రెడ్డి తదితరులు తెలిపారు. ఏపీ వైద్య ఆరోగ్య శాఖలో 2002వ సంవత్సరంలో 459 జీఓతో ఎంపీహెచ్‌ఏ (మేల్, ఫిమేల్) ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్టుల నియామక ప్రక్రియ జరిగిందన్నారు. అప్పటి నుంచి 100 శాతం గ్రాస్ శాలరీని 2018 వరకూ అందుకున్నట్లు పేర్కొన్నారు. 2018లో గత ప్రభుత్వం జీఓ నంబర్ 27 జారీ చేసి కన్సాలిడేటేడ్ వేతనం ఇస్తున్నట్లు తెలిపారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి.. వారికి న్యాయం చేయాలని చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డిని ఆదేశించారని పేర్కొన్నారు. ప్రభుత్వం 167 జీఓ విడుదల చేసి న్యాయం చేసినట్లు తెలిపారు. ఈ జీఓతో ఒక్కో కాంట్రాక్ట్ ఉద్యోగికి నెలకు రూ.10 వేలకు పైగా లబ్ధి చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ జీఓ రావడానికి సహకరించిన వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డిని సన్మానించినట్లు పేర్కొన్నారు.

ఈ-క్రాప్‌లో అక్రమాలకు తావు లేదు



మలమీదపల్లిలో ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏడీ సత్యనారాయణ

అమడగూరు: ప్రస్తుతం వ్యవసాయ సిబ్బంది పకడ్బందీగా ఈ-క్రాప్ నమోదు చేస్తున్నారు. ఇందులో అక్రమాలకు తావు లేదని వ్యవసాయాధికారి వెంకటరమణాచారి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సూపర్‌చెక్‌లో భాగంగా చీకిరేవులపల్లికి చెందిన సర్వే నంబరు 44-5లో రైతు సురేంద్రరెడ్డి సాగు చేసిన వేరుశనగ పొలాన్ని తనిఖీ చేశారు. ఈ-క్రాప్‌లో నమోదైన మేరకు విస్తీర్ణాన్ని, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలతో పొలాలకు వెళ్లి సాగు చేసిన పంటల వివరాలను పరిశీలిస్తున్నామన్నారు. సాగు చేసిన పంటలనే ఈ-క్రాప్ చేస్తున్నామన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేదన్నారు. కచ్చితంగా పంటలు సాగు చేసినట్లయితేనే ఈ-క్రాప్ నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఈ-క్రాప్ వేగవంతం చేయండి

గాండ్లపెంట: ఈ-క్రాప్ నమోదును వేగవంతం చేయాలని కదిరి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వేపరాల, సోమయాజులపల్లి, మలమీదపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఈ-పంట నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు పలు సూచనలిచ్చారు. ఈనెల 30వ తేదీలోపు ఈ-క్రాప్ చేయించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఆయా గ్రామ సచివాలయాల్లో పంట నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ లక్ష్మీప్రియ, ఏఈఓలు, వీఏఏ, వీఎస్ఏలు పాల్గొన్నారు.

నేడు ‘గడప గడపకూ మన ప్రభుత్వం’

అమడగూరు: మండలంలోని గుండువారిపల్లి సచివాలయ పరిధిలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి గుండువారిపల్లిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మామిడిమాకులపల్లి, కొళిమిరాళ్లపల్లి, గాజులపల్లి, సోలుకుంట్ల గ్రామాల్లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం అందజేత

ముదిగుబ్బ: మండల పరిధిలోని గుడ్డంపల్లి తండాకు చెందిన జనహిత ఏకోపాధ్యాయ పాఠశాల మాతాజీ లలితాబాయి ప్రమాదంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఏకోపాధ్యాయ పాఠశాల సమితి అధ్యక్షుడు రాధకృష్ణ, అబ్యాస్ ప్రముఖ్ నాగభూషణ, వెంకటనారాయణ, కార్యదర్శి దామోదరం, రామచంద్ర, శంకర్, శివయ్య, రవి నాయక్ తదితరులు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాతాజీ భర్త నారాయణస్వామి నాయక్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

నేడు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని సోలార్ జంక్షన్ వద్ద నుంచి టీ.ఎస్.పల్లి వరకూ సుమారు 12 కి.మీ డబుల్ రోడ్డు నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఈటె రాము శుక్రవారం తెలిపారు. రూ.22.50 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరవుతారని తెలిపారు. జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ధర్మవరం రూరల్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మల్కాపురం పంచాయతీ ఉప సర్పంచ్ మంజునాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా నాగలూరు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల మార్పుపై సమావేశం

కదిరి అర్బన్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల మార్పుపై ఆర్డీఓ రాఘవేంద్ర అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల మార్పుపై సలహాలు, సూచనలు తీసుకున్నారు. ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో విచారించి మార్పులు, చేర్పులు చేస్తామని అధికారులు తెలిపారు.